

'స్పందన' అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న స్పందన కార్యక్రమం జిల్లాలో పటిష్టంగా అమలయ్యేలా స్పందన పర్యవేక్షణ అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్, అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో కలెక్టర్ హరి నారాయణన్, అధికారులతో సమావేశమై జిల్లాలో స్పందన కార్యక్రమం అమలుతీరుపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్పందన కార్యక్రమానికి అందే అర్జీలు మళ్లీ మళ్లీ పునరావతం కాకుండా సంతప్తికర స్థాయిలో నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా స్పందన పర్యవేక్షణ బందం ప్రత్యేక దష్టి సారించాలన్నారు. స్పందనలో వచ్చే అర్జీలలో ఆర్థిక, ఆర్థికేతర అంశాల వారీగా విశ్లేషణ చేసుకుని, ఆమేరకు పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. ఇన్‌ఛార్జి జిల్లా రెవిన్యూ అధికారి పద్మావతి, జడ్పీ సీఈవో బి.చిరంజీవి, సి.పి.ఓ ఎస్. రాజు, స్పందన పర్యవేక్షణ అధికారులు తదితరులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న కలెక్టర్

మతోన్మాద బిజెపిని సాగనంపుదాం..!

జిల్లాలో కొనసాగుతున్న సిపిఎం, సిపిఐ ప్రచార భేరి

53, 54వ డివిజన్లలో ప్రచార భేరి నిర్వహిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని, రానున్న ఎన్నికల్లో ఆ పార్టీకి చరమగీతం పాడి దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరముందని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఐ నగర కన్వీనర్ అరిగెల నాగేంద్రసాయి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని 53, 54వ డివిజన్ల పరిధిలో జరిగిన ప్రచార భేరి కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు.నరేంద్ర మోడీ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి నేటి వరకు ఒక పథకం ప్రకారం ప్రజల మధ్య చిచ్చు పెడుతూ దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే విధానాలను అమలు చేస్తున్నారని విమర్శించారు. స్విస్ బ్యాంకుల్లో దాచిన నగదును బయటకు తీసుకొచ్చి ప్రతి ఒక్కరి అకౌంట్లో 15 లక్షల రూపాయలు వేస్తామన్న హామీ ఇచ్చి వాటిని అమలు చేయడంలో మోడీ ప్రభుతవం విఫలమైందన్నారు. మరోవైపు దేశంలో నిరుద్యోగం తాండవిస్తోందన్నారు. శ్రమను అమ్ముకునేందుకు లక్షలాదిమంది రోడ్లపై ఎదురుచూడాల్సిన పరిస్థితులు దాపురించాయన్నారు. కేంద్రం అంబానీ, ఆధానీల సేవలో తరిస్తోందన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు తగ్గుతుంటే ఆ మేరకు ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యలు చేపట్టకుండా దోచుకునే పనిలో కేంద్రం ఉందని విమర్శించారు. రైల్వేలు, ఓడరేవులు, విమానయానం, విశాఖ ఉక్కును అమ్మేస్తు న్నారని, కోట్లాదిమంది ప్రజల డబ్బుతో పచ్చగా కళకళలాడుతున్న ఎల్ఐసిని దివాలా తీయించే చర్యలను చేయడం దుర్మార్గమైన చర్య అని అభివర్ణించారు.ఇన్ని ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని సాగనంపాల్సిం దేనన్నారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి నాగేశ్వర రావు, నగర కమిటీ సభ్యులు మూలం ప్రసాద్, కె.పద్మ, 53,54వ డివిజన్ సిపిఎం శాఖా కార్యదర్శులు నక్క వెంకటేశ్వర్లు, షేక్ జాఫర్, సిపిఐ నాయకులు ముక్తియర్, షేక్ మున్నా పాల్గొన్నారు.

లింగసముద్రంలో...

ప్రచార భేరి
ఏప్రిల్ 14 నుంచి 30 వరకు

వెంకటాచలం : బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక నిరంకుశ విధానాలపై మోడీని ఇంటికి సాగనంపాలని కోరుతూ సిపిఎం, సిపిఐ మండల కమిటీల ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రచార భేరి కార్యక్రమం బుధవారం మొదటిరోజు ప్రారంభమైంది. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ మండలంలోని తిక్కవరపాడు గ్రామంలో ప్రచార భేరి కార్యక్రమాన్ని సిపిఎం మండల కార్యదర్శి కష్ణయ్య, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎంవి రమణ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ నేడు బిజెపి పాలకులు మోడీ అమిత్‌షా అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని తమ అనుచరులైన గౌతమ్ అదాని, అంబానీలకు కట్టబెడుతూ దేశ ప్రజలపై భారాలు మోపుతున్నారని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించకుండా వ్యవసాయ రంగాన్నీ సంక్షోభంలోకి నెట్టారన్నారు. సిపిఎం నాయకులు ఎస్.కె నజీర్ బాషా, పొట్టే పాలెం సుధాకర్, దాసరి వెంకయ్య, ఎస్.కె మస్తాన్ సాహెబ్, పుట్టావేణు, కె.వెంకయ్య పాల్గొన్నారు.

లింగసముద్రం : మోడీ ప్రభుత్వానికి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని సిపిఎం కందుకూరు నియోజకవర్గ నాయకులు జి.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై బుధవారం లింగసముద్రంలో సిపిఎం,సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార భేరి జాతా జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడారు. మోడీ ప్రభుత్వ హయంలో దేశం అన్ని విధాలుగా దివాలా తీసిందన్నారు. వ్యవసాయ ,పారిశ్రామిక రంగాలను అంబానీ, అదాని వంటి కార్పొరేట్ వ్యక్తులకు అప్పజెప్పిందని విమర్శించారు. ఇంకా సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి సురేషబాబు మాట్లాడారు. జాతాలో సిపిఎం ఉలవపాడు మండల కార్యదర్శి జివిబి కుమార్, నాయకులు డి.ఎం.రాయుడు,సిపిఎం లింగసముద్రం శాఖ కార్యదర్శి సిహెచ్. కొండల రావు,కె. రామమూర్తి,నత్త రామారావు,లింగసముద్రం సిపిఐ నాయకులు సిహెచ్. రాఘవులు, రాళ్లపాడు పరిరక్షణ రైతు కూలీ సంఘం కార్యదర్శి ఎం.సుభాను ఉన్నారు.

ముత్తుకూరులో..

వెంకటాచలంలో..

ముత్తుకూరు : ముత్తుకూరు మండలంలోని తాళ్లపూడి పంచాయతీలో గమళ్లపాలెం హరిజనవాడ అరుంధతీయవాడలో సిపిఎం, సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిపిఐ సర్వేపల్లి నియోజకవర్గం కార్యదర్శి కొమారి నందయ్య, సిపిఎం సీనియర్ నాయకులు నక్కా రాఘయ్య, తాళ్లపూడి సిపిఎం మండల కమిటీ సభ్యులు షేక్ మస్తాన్‌షా, సిపిఐ మండల కార్యదర్శి తుంగ ఏడుకొండలు, సిపిఎం మండల కమిటీ సభ్యులు జయరామయ్య, కాకి శేషయ్య, యానాదయ్య, వెంకట రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

రూ.8,660 కోట్లు దారిమళ్లించారు..!

-పంచాయతీలను నిర్వీర్యం చేశారు..
- సర్పంచ్‌లు ఆగ్రహం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం గత మూడేళ్లలో పంచాయతీలకు రావాల్సిన నిధులను దారిమళ్లించి పంచాయతీలను నిర్వీర్యం చేశారని, జాతీయ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవిబి రాజేంద్ర ప్రసాద్ విమర్శిం చారు. ఎపి పంచాయతీరాజ్ ఛాంబర్, ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. 15వ ఆర్థిక సంఘం ద్వారా 2022-23 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు కేటాయించిన రూ.2,020 కోట్లు వచ్చాయా? వస్తే ఆ నిధులు ఏమయ్యాయి? లేదా గతంలో రూ.8660 కోట్లు దొంగిలించి వేసినట్లే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులను కూడా దొంగిలించి వేసిందా? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలోని 12,918 గ్రామ పంచాయతీల సర్పంచులు ఎవరు పంచాయతీల కరెంట్ బిల్లులు కట్టవద్దని, ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం గ్రామీణ అభివద్ధికి 14,15వ ఆర్థిక సంఘాల ద్వారా పంచాయతీలకి పంపించిన రూ.8660 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి తన సొంత అవసరాలకు వేడేసుకున్నారా.. అదేమంటే ఆ డబ్బులు కరెంటు బకాయిల కింద జమ చేసుకున్నామని చెబుతున్నారు. మరలా కరెంట్ బిల్లులు కట్టమని సర్పంచ్ల పై అధికారులు ఒత్తిడి తీసుకొస్తు న్నారన్నారు. అసలు గత ప్రభుత్వాలు గ్రామపంచాయతీలకు ఉచిత విద్యుత్ ఇచ్చారని, ఈ ప్రభుత్వం దానిని విస్మరిస్తూ ఏవో కుంటి సాకులు చెబుతూ పంచాయతీలకు కేంద్రం పంపిన నిధులు అన్నీ కూడా దారి మళ్లించి వేసిందని ఆరోపించారు. సర్పంచ్‌ల వ్యవస్థను నాశనం చేయడానికి గ్రామ సచివాయల వ్యవస్థ తీసుకొచ్చారన్నారు. వెంటనే ఆ వ్యవస్థను సర్పంచ్‌లను అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. నవరత్నాలకు పంచాయతీల నిధులు మళ్లించారన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం సర్పంచ్‌లకు 43 జాతీయ అవార్డులు ఇస్తే, ఎపికి ఒక్కటి కూడా రాలేదన్నారు. రాష్ట్రంలోని 3.50 కోట్ల మంచి గ్రామీణ ప్రజల ఆశలపై ప్రభుత్వం నీళ్ల చల్లిందన్నారు. జగన్ పనితీరుకు ఆపార్టీ సర్పంచ్‌లే చెప్పులతో కొట్టుకుంటున్నారన్నారు. అందరినీ కలుపుకొని ఈ ప్రభుత్వంపై పోరాటం సాగిస్తామ న్నారు. రాష్ట్రంలోని 12,918 మంది సర్పంచ్‌లు లక్షల రూపాయాలు ఖర్చుపెట్టుకొని, నిధులు, విధులు లేక ఉచ్ఛవ విగ్రహాలుగా ఉన్నారని విమర్శిం చారు. పలు డిమాండ్‌లు చేశారు. సర్పంచులకు , ఎంపిటీసీ లకు రూ.15 వేలు, ఎంపిపిలకు, జెడ్‌పిటిసిలకు రూ.30వేలు గౌరవ వేతనం ఇవ్వాలని. డిమాండ్ చేశారు. ఉపాధి హామీ నిధులు గతంలో మాదిరే సర్పంచులకు ఇవ్వాలన్నారు. పాత పద్ధతిలోనే పంచాయతీలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని, గత మూడున్నర సంవత్సరములుగా రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసిన గ్రామపంచాయతీల బకాయి నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. న్యాయబద్ధమైన 13 డిమాండ్ల సాధన కోసం రాజకీ యాలకతీతంగా రాష్ట్రంలోని సర్పంచులందరినీ కలు పుకొని ఉద్యమాలు ఉధతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. రాష్ట్ర అధ్యక్షులు వి.లక్ష్మీ ముత్యాల రావు, వెంకటరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి, నాగేంద్ర ప్రసాద్‌రెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జాతీయ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవిబి రాజేంద్ర ప్రసాద్

నూతన కమిటీ ఎన్నిక..!

నెల్లూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు నందమూరి శివకుమార్ (సర్పంచ్ సూళ్లూరిపేట) రాష్ట్ర సర్పంచుల సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేంద్ర ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర సర్పంచుల సంఘం కార్యదర్శి డికె శ్రీనివాసన్, సర్పంచుల సంఘం రాష్ట్ర నాయకులు కడవకొల్లు మునేష్, రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ సెక్రటరీ గోపిరెడ్డి పావని, ఎపి పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, ఉమ్మడి చిత్తూరు జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు చుక్క ధనుంజయ యాదవ్, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి వానపల్లి ముత్యాలరావు, ఉమ్మడి నెల్లూరు జిల్లా నలు మూలల నుంచి సర్పంచులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌పి తనిఖీ

ప్రజాశక్తి -కందుకూరు : గ్రామాల్లో జరిగే నేరాలకు సంబంధించిన సమాచారాన్ని మహిళా పోలీసులు వెంటనే పోలీస్‌స్టేషన్లకు సమాచారం ఇవ్వాలని ఎస్‌పి తిరుమలేశ్వర్ రెడ్డి తెలిపారు. జిల్లా ఎస్‌పిగా బాధ్యతలు తీసుకున్న తిరుమలేశ్వర్ రెడ్డి జనరల్ విజిట్‌లో భాగంగా కందుకూరు పోలీస్ స్టేషన్‌ను బుధవారం తనిఖీ చేశారు. మహిళా పోలీసులతో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే విషయాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని సంబంధిత పోలీస్‌స్టేషన్లకు సమాచారం ఇవ్వాలని సూచిం చారు. తొలుత కందుకూరు డిఎస్‌పి కార్యాలయాన్ని సందర్శించిన ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటారు. కందు కూరు రూరల్ పోలీస్ స్టేషన్, పట్టణ పోలీస్ స్టేషన్‌లు పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. కందుకూరు పట్టణంలో ట్రైనీ డిఎస్పీగా తాను పని చేశాను అనే విషయాన్ని గుర్తు చేశారు. కందుకూరు డిఎస్‌పి కండే శ్రీనివాసరావు, సిఐ వెంకట్రావు, పట్టణ ఎస్‌ఐ హనీఫ్, రూరల్ ఎస్సై శివ నాంచారయ్య పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న ఎస్‌పి తిరుమలేశ్వరరెడ్డి

ఘనంగా విపిఆర్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : రాజ్యసభ సభ్యులు వైసిపి జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆపార్టీ నేతలు, అభిమానులు గురువారం పెద్ద ఎత్తున నిర్వహించారు. పూనూరు కష్ణారెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరులోని ఆయన నివాసంలో కేక్‌ను కట్ చేశారు. వేమిరెడ్డి అభిమానులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అన్నమయ్య సర్కిల్ వద్ద చంద్రశేఖర్ సారథ్యంలో మజ్జిగ చలివేంద్రం ప్రారంభించారు. ఇందు కూరుపేట మండలం, పల్లిపాడు గ్రామంలో జయరామయ్య, మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో కేక్ ను కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. కాటంరెడ్డి రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో నగరంలో పెద్ద ఎత్తున ప్లెక్సీలు ఏర్పాటు చేశారు. తొలిసారి విపిఆర్ జన్మదిన వేడుకలును ఘనంగా నిర్వహించారు.

విపిఆర్ జన్మదినోత్సవం సందర్భముంగా మజ్జిగ చలివేంద్ర దృశ్యం

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు : విద్యుత్ శాఖలో అపరిష్కృతంగా ఉన్న కార్మిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి సత్వరమే పరిష్కరించాలని యుఈఈయు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం నగరంలోని విద్యుత్తు భవన్‌లో ఎస్‌ఈ ఛాంబర్‌లో జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ బి.వెంకటసుబ్బయ్యను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు వి.సుధాకర్‌రావు మాట్లాడారు. కాంట్రాక్టు జెఎల్‌ఎంలను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

ఇఫ్తార్ విందు..!

తోటపల్లిగూడూరు : సౌత్ ఆములూరులోని ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయులు షేక్. అహ్మద్ బాషా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రామానుజయ్య విద్యార్థులకు, గ్రామ స్తులకు ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ఉపాధ్యా యులు ఎ. సుభాషిని, కె. వసంత లక్ష్మి ఉన్నారు.

నెల్లూరు: నగర నియోజకవర్గ పరిధిలోని కోట్టమిట్ట ప్రాంతం ఇమీనియా మసీదు ప్రాంతంలో ముస్లీం సోదరులు నిర్వహించిన ఇఫ్తార్ విందులో రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి హాజరైయ్యారు. బుధవారం చేపట్టిన ఇఫ్తార్ విందులో పాల్గొని సందేశమిచ్చారు.

అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు మెరుగైన పోషకాహారం ఇవ్వాలని హ్యూమన్ రైట్స్ కంజర్వేషన్ కమిటీ ఆఫ్ ఇండియా (హెచ్‌ఆర్సీసీఐ) చైర్మన్ ఎంబేటీ వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం మండలంలోని అంగన్వాడీ కేంద్రాలను వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు.

'ఆసరా' నిధుల కోసం ఎదురు చూపు..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : వైఎస్‌ఆర్ ఆసరా పథకం నిధుల కోసం లబ్ధిదారులు ఎదురుచూస్తున్నార. ఆసరా మూడో విడత కింద ముఖ్యమంత్రి గత నెల 25వ తేదీ ఏలూరులో బటన్ నొక్కారు. మంత్రి గోవర్ధన్ రెడ్డి ఈ నెల 5వ తేదీన పల్లిగూడూరు ఎంపీడీఓ కా ర్యాలయం ప్రాంగణంలో చెక్కు పంపిణీ చేశారు. ఈ ప్రక్రియ జరిగిన 15 రోజులు కావస్తున్నా నేటి వ రకు మండలం లోని వైఎస్‌ఆర్ క్రాంతి పథకం కిందట అక్కా చెల్లెమ్మల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ కాలేదు. దీంతో నిధులు కోసం లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారు. ఆసరా నిధులు జమ అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

'గడప గడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి -పొదలకూరు

మండలంలోని తోడేరు పంచాయతీ పరిధిలోని వీవర్స్ కాలనీ మోడల్ కాలనీ గా రూపుదిద్దుకొందని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. వీవర్స్ కాలనీలో బుధవారం సాయంత్రం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, వైకాపా నాయకులు జి. గోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కె. చిన్న బ్రహ్మయ్య, మద్దిరెడ్డి రమణారెడ్డి, వాకాటి శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బిసిల శక్తిని చాటుదాం..!

ఐదు జిల్లాల ప్రాంతీయ సదస్సు - వైసిపి మినహా అన్ని పార్టీల హాజరు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రభుత్వాలు బిసిలను ఓట్లు కోసమే ఉపయోగించుకుంటుందని, బిసిల శక్తి ఏమిటో చూపించాలని బిసి ఐక్య కార్యచరణ రౌండ్ టేబుల్ సమావేశం గురువారం స్థానిక కస్తూరిదేవి గార్డెన్‌లో జరిగింది. వైసిపి మినహా అన్ని రాజకీయ పార్టీలు ఈ సదస్సుకు హాజరయ్యారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె. అచ్చెన్నాయుడు, రాష్ట్ర నాయకులు యనమల రామ కృష్ణుడు, కొల్లు రవీంద్ర, బీద రవిచంద్రయాదవ్, సిపిఎం నాయకులు మాదాల వెంకటేశ్వర్లతోపాటు బిసి సంఘాల నేతలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా బిసి నాయకులు మాట్లాడుతూ బిసిలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీలను ఆర్థికంగా, వెనుకబడ్డారన్నారు. ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలతో పేదలకు న్యాయం చేయాలన్నారు. పేదలకు భూమి, స్వయం ఉపాధి కల్పిస్తేనే ఆర్థికంగా వెదుకుతారన్నారు. వైసిపి ప్రభుత్వం బిసిలను అనేక ఇబ్బందుకు గురిచేస్తుందన్నారు. దాడులు చేసి, అక్రమ కేసులు పెడుతుందన్నారు. బిసి పాఠశాలను మూసేసి విద్యార్థులను చదువులకు దూరం చేశారన్నారు. ప్రతి జిల్లాలో బిసిలకు కనీసం నాలుగు ఎంఎల్‌సి సీట్లను రాజకీయ పార్టీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిసి గణన చేయడానికి ప్రభుత్వాలు ముందుకు రావడంలేదన్నారు. బిసిల శక్తి తెలిసేలా అన్ని సంఘాలు ఐక్యంగా పోరాటం చేయాలన్నారు. బిసిలను మూడు ముక్కలు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, దీనిని తిప్పి కొట్టాలన్నారు. బిసి రిజర్వేషన్లు, బిసి గణన చేయాలన్నారు. వైసిపి ప్రభుత్వంలో బిసిలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, అందరూ కలిసి తిప్పికొట్టాలని సమావేశంలో పాల్గొన్న నేతలు పిలుపునిచ్చారు. నెల్లూరు, ఒంగోలు, తిరుపతి, చిత్తూరు, రాజంపేట నుంచి నేతలు హాజరయ్యారు.

రౌండ్‌టేబుల్ సమావేశంలో అభివాదం చేస్తున్న కె అచ్చన్నాయుడు, యనమల, తదితరులు

జగన్ డైవర్షన్ రాజకీయాలు

టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు విమర్శ

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వివేకానందరెడ్డి హత్యను పక్కదోవ పట్టించడానికి విశాఖ రాజధాని పేరుతో డైవర్షన్ రాజకీయం అడుతున్నారని, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె. అచ్చెన్నాయుడు విమర్శించారు. రాజ్యాంగ, ప్రజాస్వామ్య బద్ధంగా సిఎం జగన్ ఎన్నికయ్యాడా? లేదా? అనే అనుమానం కలుగుతుందన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన సిఎం అయితే, రాజ్యాంగానికి లోబడి వ్యవహరించాలన్నారు. రాజధాని అంశం సుప్రీం కోర్టులో ఉంటే సెప్టెంబరు నుంచి వైజాగ్‌లో పాలన చేస్తానని సిఎం జగన్ ఎలా చెబుతారని ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర ప్రజలని మోసం చేసేందుకు ఇలాంటి ప్రకటన చేశారన్నారు. ఏపీలో ఎన్నికలు రేపు వస్తాయో? ఎల్లుండి వస్తాయో? తెలియదని, ఈ ప్రభుత్వం వెంటిలేటర్ పై నడుస్తోందన్నారు. మా ప్రభుత్వంలో ఉత్తరాంధ్రకి ఏమి చేశామన్న దానిపై వైట్ పేపర్ రిలీజ్ చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

'ప్రకాశం' క్రీడాకారులకు ప్రోత్సాహం

జిల్లా ఒలంపిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు 'కుర్రా'

ప్రజాశక్తి -కందుకూరు

ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల క్రీడల పట్ల చూపిన ఆసక్తి అద్భుతమని ఒలంపిక్స్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు కుర్రా భాస్కరరావు ప్రశంసించారు. వారంరోజులు పాటు నిర్వహించిన అంతర్ క్రీడ ఉత్సవాలలో విజేతలకు బహుమతులు పంపిణీ సందర్భంగా బుధవారం కాలేజీలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇంజనీరింగ్ విద్యార్థులు అన్ని గేమ్స్‌లో పాల్గొనడం ప్రశంసనీయమన్నారు. కబడ్డీ, వాలీబాల్, చెస్, క్యారమ్స్, టెన్నికాట్, పరుగు (రన్నింగ్)పందెం, షటిల్ పోటీ లలో పెద్ద ఎత్తున పాల్గొనడం హర్షనీయమన్నారు. బాలికలు సైతం కబాడీ లాంటి పోటీలలో 4-5 టీములు పోటీ పడడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు.

ఒలంపిక్స్ అసోసియేషన్ ప్రోత్సాహం

జిల్లా ఒలంపిక్స్ అసోసియేషన్ తరపున కాలేజీ క్రీడాకారులకు ప్రత్యేక ప్రోత్సాహాన్ని అందిస్తామని కుర్రా అభయం ఇచ్చారు. ప్రధానంగా కబాడీ, వాలీబాల్ ఆటగాళ్లకు ఒలంపిక్ అసోసియేషన్ తరపున రాష్ట్ర స్థాయిలో ఆడేందుకు అవకాశం ఇప్పించేందుకు కషి చేస్తామని భాస్కరరావు హామీ ఇచ్చారు. కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ కాలేజీ స్థాపిం చినప్పటి నుండి కబాడీ, ఒలంపిక్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా భాస్కరరావు తమ విద్యార్థులకు ఎన్నో ప్రోత్సాహాలను అందించారని తద్వారా రైల్వే,పోలీస్ శాఖలో ఉద్యోగాలు పొందిన వారు కూడా ఉన్నారన్నారు. తనకు కూడా జిల్లాస్థాయి అసోసియేషన్లలో ప్రాధాన్యత కల్పించిన అవకాశాలను మరువలేనివన్నారు. సాంకేతిక డైరెక్టర్ డాక్టర్ కే.విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ తక్కువ కాలంలో 10 రకాల క్రీడాల పోటీలు నిర్వహణ ప్రశంసనీయమని నిర్వాహకులను అభినందించారు. డాక్టర్ సి.హెచ్. రవి కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని అకడమిక్స్ ఇన్‌చార్జ్ ఎస్.ఎమ్. మీరావలి నిర్వహించారు. విద్యార్థులు, యాజ మాన్యం, ముఖ్యఅతిథి భాస్కరావును సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న కుర్రా భాస్కరరావు

'ఆక్స్‌ఫర్డ్'లో వేడుకలు

ప్రజాశక్తి -కందుకూరు : స్థానిక ఆక్సఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్‌లో బుధవారం 9వ జూబ్లీ సెలబ్రేషన్స్ జరిగాయి. ఆ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు పాఠశాలలోనే మొదలవు తుందన్నారు. వారి ఉన్నత కోసం మా పాఠశాల తరపు నుంచి మేము ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, పాఠశాల డైరెక్టర్ బి బాలభాస్కర్, కాలేజీ డైరెక్టర్ బి నరేంద్ర, ప్రిన్సిపాల్స్ ఎం రామారావు, పి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఉన్నం భాస్కరరావు

'యువగళం' పాట విడుదల

ప్రజాశక్తి-నెల్లూరు : బి.సి.ఐక్య కార్యాచరణ రౌండ్ టేబుల్ సమావేశం సందర్భంగా టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నెల్లూరు లోని కస్తూరిదేవి గార్డెన్స్ నందు యువకవి కె.మురళీమోహన్ రాజు రచించిన 'గరళంపై యుగళం' పాటను టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చంనాయుడు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, మీదుగా విడుదల చేశారు. టిడిపికి అద్భుతమైన పాటకు రచించిన మురళీమోహన్ రాజును అభినందించారు.

వైసిపి ఇంటింటా ప్రచారం

ప్రజాశక్తి -కందుకూరు : ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం బుధవారం 10వ వార్డు బూడిద పాలెం 6వ సచివాలయ పరిధిలో నిర్వహించారు. ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. పట్టణ అధ్యక్షులు రఫీ, గంగిరెడ్డి, సచివాలయ కన్వీనర్లు రాజేష్, రహీం ఉన్నారు.

తోటపల్లిగూడూరు : మండలంలోని కోడూరు పంచాయతీ పరిధిలోని ముత్యాల తోపు పట్టపుపాళెంలో "జగనన్నే మా భవిష్యత్" "మా నమ్మకం నువ్వే జగన్" అనే ప్రజామద్దతు సర్వే జరిగింది. జగనన్న సచివాలయాల కమిటీ ఇన్‌ఛార్జి తలమంచి సురేంద్ర బాబు ,వైసిపి మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ తో కలసి పాల్గొన్నారు.

ఉలవపాడు : మండలంలోని వీరేపల్లి సచివాలయం పరిధిలో బుధవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం గ్రామ సచివాలయంలోని పడమటి యానాది కాలనీలో నిర్వహించారు. సర్పంచ్ కాకర్లపూడి వెంకటసుదారాణి, సచివాలయ కన్వీనర్లు లకంరాజు వెంకట్రావమ్మ ఉన్నారు.

చంద్రబాబుకు స్వాగతం..

ప్రజాశక్తి -కందుకూరు : ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొనేందుకు గిద్దలూరు నియోజకవర్గానికి చేరుకున్న టిడిపి జాతీయ అధ్యక్షులు, నారా చంద్రబాబు నాయుడుకి ఉమ్మడి ప్రకాశం జిల్లా టిడిపి ఎంఎల్‌ఎలు, ఇంచార్జులు ఘన స్వాగతం పలికారు. కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ ఎంఎల్‌ఎ డాక్టర్ దివి శివరాం చంద్రబాబుకి ఆహ్వానం పలికినవారిలో ఉన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై చర్చ

నెల్లూరు : ప్రకృతి వ్యవసాయ సాగు వల్ల 50 శాతం ఖర్చు తగ్గుతుంతుందని రైతు సాధికార సంస్థ కో ఆర్డినేటర్ కర్నాటి ప్రభాకర్‌రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారం మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో రైతు సాధికార సంస్థ కోఆర్డినేటర్ కర్నాటి ప్రభాకర్‌రెడ్డి కలిశారు. ఆయనతో ప్రకృతి వ్యవసాయంపై చర్చించారు. డిపిఎం మాలకొండయ్య ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నెల్లూరు: మాజీ సిఎం నారాచంద్రబాబునాయుడు పుట్టిన రోజు సందర్భంగా సింహపురి ఆస్పత్రి జంక్షన్ వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించారు. బుధవారం దాన.మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి సందర్శించారు.

పలుచోట్ల 'గడపగడపకు మన ప్రభుత్వం'

మాట్లాడుతున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని చుంచులూరు సచివాలయం పరిధిలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి నిర్వహించారు. స్థానికంగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో రైతుల సౌలభ్యం కోసం రూ.21లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం గ్రామంలో గడపగడపకు తిరిగి ప్రభుత్వం ప్రతి గడపకు అందచేసిన సంక్షేమ పథకాల వివరాలను లబ్ధిదారులకు తెలియజేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిఒక్కరిని సమస్యలు ఏమైనా ఉంటే తెలియజేయాలని కోరారు. గ్రామ పర్యటనలో హైలెవల్ కెనాల్ పనులు త్వరగా పూర్తి చేసేలా చూడాలని ఎంఎల్ఎ దృష్టికి రావడంతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పనులు వేగవంతంగా జరిగేలా చూస్తామన్నారు. మంచినీటి సమస్యపై కొందరు గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకురావడంతో వెంటనే అధికారులను వేసవిలో నీటిసమస్య లేకుండా చూడాలని ఆదేశించారు. గ్రామీణ స్థాయి నుంచే ప్రజలకు ఉపయోగపడేలా సచివాలయ వ్యవస్థ, వాలంటీర్లను ఏర్పాటు చేసిందని, తద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సత్వర వీలు కలుగుతుందన్నారు. గతంలో లాగా రైతులు ఇబ్బందులు పడుకుండా ఉండేందుకు వారి కోసం అన్ని విధాలుగా ఆలోచించి రైతు భరోసా కేంద్రాలను అందుబాటులోకి తెస్తున్నారని, తద్వారా రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయ ఉత్పత్తుల దగ్గర నుండి ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ పథకాల పొందేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సుబ్బిరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ మోహన్ రెడ్డి, సర్పంచ్ చామంచయ్య, ప్రసాద్, వైసిపి నాయకులు ఇందూరు నర్సారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ జయరావు, రవి, బూదవాడ సర్పంచ్ మంచాల హరిబాబు, తెగలపాడు సర్పంచ్ చెవుల శ్రీనివాసులు, వైసిపి నాయకులు బేరి రామ్మోహన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, కృష్ణ ప్రసాద్‌రెడ్డి, సోషల్ మీడియా ఓంకారం శివ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం జువ్వలదిన్నె పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జువ్వలదిన్నె పంచాయతీలో కోట్ల రూపాయలు వ్యయంతో నిర్మాణం అవుతున్న ఫీలింగ్ హార్బర్ పనులు దాదాపుగా పూర్తి కావస్తున్నాయని త్వరలో ప్రారంభం కాబోతుందన్నారు. తీరప్రాంత మత్స్యకారులకే కాకుండా నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచు మామిడి.అంకమ్మ, మత్స్యకార నాయకుడు గోవిందస్వామి ,మండల వైసీపీ కన్వీనర్ వీరరఘు, సిఆర్‌పాలెం సర్పంచు గిరిబాబు, స్థానిక నేతలు శ్రీనివాసులు రెడ్డి, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : వివక్ష లేని సంక్షేమ అభివృద్ధి సిఎం వైఎస్ జగన్ ధ్యేయమని కావలి మాజీ ఎంఎల్ఎ వంటేరు వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అరుంధతీయవాడలో ఇంటింటికి వెళ్లి జగనన్న సంక్షేమ పథకాలు గురించి సంక్షేమ పథకాలు గురించి క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో జలదంకి మండల కన్వీనర్ చేవూరు జనార్ధన్ రెడ్డి, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు పాలవల్లి మాలకొండారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, గుర్రం జగ్గయ్య నాయుడు, తిమ్మసముద్రం సర్పంచ్ ప్రసాద్ నాయుడు, మండల రైతు సంఘం అధ్యక్షుడు గండు కృష్ణారెడ్డి, సచివాలయ కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, జలదంకి ఎంపిటిసి పోట్లూరు వెంకమ్మ, జలదంకి సర్పంచ్ చలంచర్ల అనురాధ, బొచ్చు అనిల్ కుమార్ యాదవ్, కుటుంబ శేఖర్ యాదవ్, నేలపాటి మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అన్నవరం ఎస్‌టి కాలనీలో నాల్గవ రోజు నిర్విరామంగా కొనసాగుతున్న నువ్వే మా నమ్మకం జగనన్న కార్యక్రమాన్ని నెల్లూరు జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు, మండల ఉపాధ్యక్షులు పాలవల్లి మాలకొండ రెడ్డి, సర్పంచ్ గుమ్మడి మార్తమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామపంచాయతీలో ఎస్టీ గిరిజన కాలనీలో జరిగిన గడపగడపకు కార్యక్రమంలో మా నమ్మకం నువ్వే జగన్ అన్నా అంటూ గడపగడపకు వెళ్లి వాళ్ల అభిప్రాయాలు తెలుసుకొని వాళ్లకి అన్ని పథకాలు అందాయా.. లేదా.. తెలుసుకొన్నారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ దామెర్ల దేవదాసు, ఆలూరి లక్ష్మీ నరసారెడ్డి, నాయకులు గుమ్మిడి రమేష్, గృహసారథులు, వార్డుమెంబర్లు, వాలంటీర్లు దామెర్ల స్వాతి ప్రియా, కలిసేటి సుమంత్, వట్టికాలా రహీంబాబు, నీలం మహేంద్ర, బత్తల పూజిత, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

స్రవంతికి డాక్టరేట్

ప్రజాశక్తి-కావలి

స్థానిక పి.బి.ఆర్. విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో "ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగ అధిపతిగా పని చేస్తున్న రావి స్రవంతికి అనంతపురం జె.ఎన్.టి.యు. నుండి డాక్టరేట్ లభించింది. కాగా స్రవంతి "ఎఫిషియన్ట్ ఇమేజ్ ఎనాలిసిస్ ఫర్ విషన్ – బేస్డ్ స్కిమ్మింగ్ అఫ్ ఫ్లోటింగ్ వీడ్స్ ఇన్ ఇన్ ల్యాండ్ వాటర్ బాడీస్" అనే అంశంపై ప్రొఫెసర్ డాక్టర్ ఎ.ఎస్.వి.శర్మ పర్యవేక్షణలో అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా డాక్టరేట్ వచ్చిన డాక్టర్ స్రవంతిని కళాశాల యాజమాన్యం, అధ్యాపక, బోధనేతర సిబ్బంది అభినందించారు.

సచివాలయంలో పరిశీలన

ప్రజాశక్తి-కలిగిరి

మండలంలోని వెస్ట్ గుడ్లదొన పంచాయతీ సచివాలయంలో ఇఒపిఆర్‌డి వెలుగోటి మధు బుధవారం తనిఖీలు నిర్వహించారు. ముందుగా గ్రామపంచాయతీలో పలు రికార్డులను పరిశీలించారు. రికార్డులు నిర్వహణ సంతృప్తి కరంగా లేదని 15 రోజులలో సరి చేసుకొని లిఖిత పూర్వంగా వివరణ ఇవ్వాలని తనిఖీ నోటీసు సర్పంచ్‌కి, పంచాయతీ కార్యదర్శికి జారీచేసి సిబ్బంది హాజరు, యూనిఫారం, ఆన్‌లైన్ సర్వీసెస్, స్పందన వంటివి విధిగా పాటించాలనీ సిబ్బందికి సూచించారు. అనంతరం చెత్త నుంచి సంపద తయారీ షెడ్లు పరిశీలించి, చెత్త సేకరణ, వర్మీ కంపోస్ట్ ఎరువు తయారీపై పలు సూచనలు చేశారు. సర్పంచ్ చిన రాఘవ, పంచాయతీ కార్యదర్శి ఎం.హరికృష్ణ ఉన్నారు.

సచివాలయాల్లో జెసి తనిఖీలు



ప్రజాశక్తి-సంగం : సంగంలోని 1, 2 సచివాలయాల్లో బుధవారం జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సచివాలయంలో రికార్డులు పరిశీలించి, సంక్షేమ పథకాల అమలు తీరు గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరును పరిశీలించారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీసర్వే కార్యక్రమంలో భాగంగా భూములకు హద్దురాళ్లు వేసే కార్యక్రమం వేగంగా జరుగుతుందన్నారు. జిల్లాకు వచ్చిన లక్షా 14 వేల హద్దు రాళ్లకు గాను 62 వేల రాళ్లు పాతామని తెలిపారు. ఏప్రిల్ 30 నాటికి హద్దు రాళ్లు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రీ సర్వే చేసిన గ్రామాల నుండి గ్రీవెన్స్‌కు వచ్చే సమస్యలు పూర్తిగా తగ్గాయని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీనరసింహ, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌టిసిలో చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కావలి : వేసవి ఉపశమన చర్యలలో భాగంగా, కావలి ఆర్‌డిఒ వి.కె. శీనానాయక్ సూచనల మేరకు పట్టణంలోని పలు ప్రాంతాలలో మంచినీటి చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు కావలి రెడ్‌క్రాస్ కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు తెలిపారు. బుధవారం స్థానిక డిబిఎస్ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం సహకారంతో, కావలి ఆర్‌టిసి బస్టాండ్‌లో మంచినీటి చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని డిబిఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసన్నాంజనేయులు మాట్లాడుతూ వేసవికాల విపత్తుల ఉపశమన చర్యలలో భాగంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు వడగాల్పుల నుండి రక్షణ పొందడంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఆర్‌టిసి డిపో మేనేజర్ రాఘురాం శ్రీనివాసులు మాట్లాడుతూ సామాన్య ప్రయాణికులకు సేవలందిస్తున్న రెడ్‌క్రాస్, డిబిఎస్ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. డి.బి.ఎస్.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టివి రావు మాట్లాడుతూ ప్రజలకు తగు సేవలందించడంలో తమ కళాశాల యాజమాన్యం, విద్యార్థులు ముందువరసలో ఉంటారని తెలియజేశారు. రెడ్‌క్రాస్ ప్రతినిధులు డాక్టర్ రవిప్రకాష్, మధురానాతం నరేని, ఓంచంద్, వెంకటేశ్వర్లు, పల్లెర్ల లోకేశ్వరరెడ్డి, అన్నవరం హనుమకుమార్, బిఎస్ ప్రసాద్, నదిలీత్, మధుసూదన్ రెడ్డి, ఆర్‌టిసి అధికారులు కెవిఆర్ బాబు, పెంచయ్య, పెరుమాల మోహన్‌రావు, కార్మిక నాయకులు పి.జనార్దన్ రావు, రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని చిలకపాడు హైస్కూల్‌లో రెండవ విడత నాడు-నేడు పనులను బుధవారం పీఆర్‌ఐ కన్సల్టింగ్ ఇంజనీర్ పరిశీలించారు. నాసిరకం ఇటుకలతో గోడల నిర్మాణం జరుగుతుందని గ్రామస్తుల ఫిర్యాదుతో ఇటీవల సమగ్ర శిక్ష అభియాన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పనులను పరిశీలించి, సిమెంటు ఇటుకలను శాంపిల్స్‌ను తీసుకెళ్లారు. పీఆర్‌ఐ కన్సల్టింగ్ ఇంజనీర్ నిర్మాణంలో ఉన్న గోడలను, పరిశీలించి గోడలకు, పిల్లర్లకు డ్రిల్లింగ్ మిషన్ ద్వారారంధ్రాలు పడుతున్నాయా.. లేదా.. అని పరిశీలించారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులను, ఏఈను పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమగ్ర శిక్ష అభియాన్ ఈఈ శ్రావణ్ కుమార్, ఏఈ అఫ్జల్, హెచ్‌ఎం తన్వ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ హరీష్, స్కూల్ కమిటీ చైర్మన్ జయకర్ రెడ్డి ఉన్నారు.

కరెన్సీ నోట్ల ప్రదర్శన

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పురాతన నాణేలు కరెన్సీ నోట్ల ప్రదర్శనను బుధవారం ఎస్‌ఐ విశ్వనాథరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాణేలు, కరెన్సీ నోట్లు అమూల్యమైన ప్రదర్శనను ఎఎస్‌పేట మండలానికి చెందిన వాయిజ్ అహ్మద్ మాట్లాడుతూ గత 30 ఏళ్ల నుండి పురాతన నాణేలు కరెన్సీ నోట్లను సేకరిస్తున్నట్లు తెలియజేశారు. ఇప్పటివరకు 170దేశాల నాణేలు, కరెన్సీనోట్లు సేకరించి ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ప్రయివేటుగా ఎలక్షియన్ పనులు చేసుకుంటూ వచ్చిన సంపాదనలో సగం నాణేల కరెన్సీ నోట్ల కొనుగోలుకు ఖర్చు పెడుతున్నట్లు తెలిపారు. ఆనాటి రాజుల పాలనలో నాణేల నుండి రూ.1000 నాణేలు, 125, 150, 175, 400, 450, 500 రూపాయల నాణేలు సేకరించినట్లు తెలిపారు. ఏ దేశాల నాణేలు, కరెన్సీ నోట్లు ఎలా ఉన్నాయి, కొన్ని దేశాల కరెన్సీ నోట్లపై జంతువుల బొమ్మలను ముద్రిస్తారన్నారు. కొత్తగా ముద్రిస్తున్న కాయిన్స్‌ను ముందుగానే వెబ్ సైట్ ద్వారాకొనుగోలు చేసి నాణేలను సేకరిస్తున్నాన్నారు. కొన్ని సందర్భాల్లో ఎగ్జిబిషన్లకు వెళ్లినప్పుడు అక్కడ కొన్ని నాణేలను కొనుగోలు చేస్తామన్నారు. ప్రిన్సిపాల్ సిహెచ్ లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గౌతు లచ్చన్న వర్ధంతి

ప్రజాశక్తి-కావలి : సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా బుధవారం కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో కావలి పట్టణం ట్రంకు రోడ్డులోని లచ్చన్న విగ్రహానికి టిడిపి నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, గౌడసంఘం నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి పూల మాలలతో నివాళులు చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ గాంధీజీ ఉప్పు సత్యాగ్రహానికి పిలుపునిచ్చిన సమయంలో లచ్చన్న బారువా సమీపంలో ఉన్న సముద్రపు నీరుతో ఉప్పు తయారుచేసి ఆ ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. విదేశీ వస్తు బహిష్కరణ ఉద్యమంలో పాల్గొని అందరూ చూస్తుండగానే తన విలువైన దుస్తులను అగ్నికి ఆహుతి చేశారని తెలిపారు. అంటరానితనంపై పోరాటం చేసిన వారిలో ముఖ్యులు గౌతు లచ్చన్న అని తెలియజేశారు. రాత్రి పాఠశాలలు నిర్వహించి, బడుగు వర్గాల విద్యాభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారన్నారు. హరిజనులకు దేవాలయాలలో ప్రవేశం కలిగించారన్నారు. లచ్చన్న అనేక కిసాన్ ఉద్యమాలు నడిపి, ఆ రోజుల్లో జమీందార్ల పక్కలో బల్లెంలా తయారయ్యారని తెలిపారు. కావలి రూరల్ టిడిపి ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, ముఖ్య నాయకులు తుళ్లూరు మల్లికార్జున, మోర్ల సురేష్ గౌడ్, బొట్లగుంట శ్రీహరి నాయుడు, పోతుగంటి శ్రీకాంత్, జంపాని శ్రీనివాసులు, తుళ్లూరు సుధాకర్, ఉప్పాల మాలకొండయ్య, గొట్టిపాటి కొండపనాయుడు, బంద తిరుపతి, తటపర్తి వాసు, అక్కిలిగుంట సూర్యప్రకాష్, పులి సుధాకర్, ఉప్పాల దినేష్, తాత శివకుమార్, ఆలపాక రవి, పొట్లూరు నాగేశ్వరరావు, కణ్ణా రావు, పోసిన శ్రీనివాసులు, మహిళా నేతలు కొల్లూరు అశ్విని, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

దాతలకు ఘన సన్మానం

ప్రజాశక్తి-మర్రిపాడు : మర్రిపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ అభివృద్ధికి సహకరించిన దాతలను మండల కన్వీనర్ సిద్దంరెడ్డి మోహన్ రెడ్డి చాబోలు గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త దుగ్గిరెడ్డి కృష్ణప్రసాద్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బిజ్జ సుబ్బిరెడ్డి, పెగ్గపాడు సర్పంచ్ ప్రజాప్ శ్రీనివాస్ యాదవ్‌లను బుధవారం హై స్కూల్ హెచ్‌ఎం శివజ్యోతి, స్కూల్ చైర్మన్ దుంపలగద్ద వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్‌ఐ విశ్వనాథ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ముందుగా క్రమశిక్షణ అలవర్చుకొని చిన్న వయసునుండే ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మౌలిక సదుపాయాలను దాతలు సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నారని, వారిని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలకు అనుగుణంగా ఎదగాలని ఆయన వెల్లడించారు. ఎంఇఒ మాలకొండరావు, ఉపాధ్యాయులు వెంకటయ్య, పెంచల ప్రసాద్, రామకృష్ణారెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

అవినీతి ఆరోపణపై వైసిపి ధ్వజం

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని పోతిరెడ్డిపాలెం గ్రామంలో మట్టి, ఇసుకను, అక్రమంగా తరలిస్తున్నారంటూ టిడిపి నాయకుడు తిరుమూర్ అశోక్ రెడ్డి తమపై చేసిన అవినీతి ఆరోపణలపై వైసిపి మండల కన్వీనర్ నలుబోలు సుబ్బారెడ్డి ఖండించారు. మంగళవారం ఆయన గ్రామంలోని తన నివాసంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి గ్రామంలో ఎవరు చేశారో గుర్తు చేసుకోవాలన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో తిప్పను కొల్లగొట్టి గ్రావెల్ మట్టిని అక్రమంగా అమ్మి సొమ్ము చేసుకుంది మీరు కాదా అంటూ ప్రశ్నించారు. పెన్నా గర్భంలోని ఇసుకని కరకట్టలతో సహా మాయం చేసింది మీరే కదా అన్నారు. తమ రాజకీయ ఎదుగుదలను చూడాలేకే తనపై అవినీతి ఆరోపణలు చేస్తూ బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గ్రామంలో ట్రాక్టర్లు జెసిబిలు వారి వద్ద డబ్బులు తీసుకొని తోలిస్తున్నానంటూ తనపై ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. అనంతరం సర్పంచి నలుబోలు వాణి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మీరు చేసిన అభివద్ధితో ప్రస్తుతం మా హాయంలో మేము చేస్తున్న అభివద్ధితో ప్రజలకు తెలుసు అన్నారు. తమరు చేసిన అవినీతి అక్రమాల కారణంగా ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. మమ్మల్ని కానీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డిని గాని ప్రశ్నించే స్థాయి లేదన్నారు. మరోసారి ఇలా అవినీతి ఆరోపణలు చేస్తే చూస్తూ ఉండబోమని హెచ్చరించారు.కార్యక్రమంలో గంగవరం సర్పంచ్ లక్ష్మి, గంగవరం ఉపసర్పంచ్ మోషే, గాజులు మల్లికార్జున, అల్లం రాజా, మాచవరం పుల్లయ్య, ఉప సర్పంచ్ చల్ల వెంకటేశ్వర్లు, జాన వెంకటేశ్వర్లు గౌడ్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యాసిడ్ దాడి కేసు ఛేదన

ప్రజాశక్తి-కలిగిరి

మాట్లాడుతున్న సిఐ సాంబశివరావు

కలిగిరి మండల కేంద్రంలో ఇటీవల కాలంలో దంపతులపై జరిగిన యాసిడ్ దాడి ఘటన కేసును కలిగిరి సిఐ ఎస్.సాంబశివరావు నేతృత్వంలో పోలీసులు త్వరితగతిన ఛేదించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్‌లో సిఐ సాంబశివవరావు మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఏప్రిల్ 4వ తేదీ రాత్రి 9 గంటల సమయంలో కలిగిరిలోని నటరాజు తోట సమీపంలో గుణపాటి నాగార్జునరెడ్డి అతని భార్య వెంకట రమణమ్మపై జరిగిన యాసిడ్ దాడి సంఘటనపై అప్పట్లో కేసునమోదు చేశామన్నారు. కలిగిరి శివాలయంలో పూజారిగా పనిచేస్తున్న ఉంద్రగంద్ర నాగేంద్రబాబుకు, గుణపాటి నాగార్జునరెడ్డి, అతని భార్య వెంకట రమణమ్మలకు కుటుంబ కలహాలు ఉన్న నేపథ్యంలో పూజారి కుటుంబ వ్యవహారాలలో వారిద్దరూ జోక్యం చేసుకుని తన భార్య దూరమయ్యేలా చేశారని, అతనిపై లేనిపోని అసత్య ప్రచారాలు చేసి అతనిని నలుగురిలో తలెత్తుకోలేకుండా చేశారనే అక్కసుతో మిగతా నిందితులతో కలిసి కుట్రపన్ని నాగార్జునరెడ్డి, వెంకటరమణమ్మలపై యాసిడ్ దాడి చేయించారని తమ దర్యాప్తులో తేలిందన్నారు. కాగా ఈ విషయమై కేసును ఛాలెంజ్‌గా తీసుకుని నిందితుల ఆట కట్టించామన్నారు. అందులో భాగంగా యాసిడ్ దాడి చేయించిన, దాడికి పాల్పడిన 11 మంది నిందితులలో 7 మందిని అరెస్ట్ చేశామన్నారు. నిందితులను కావలి మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచనున్నట్లు సిఐ సాంబశివరావు తెలియజేశారు. సమావేశంలో ఎస్ఐ సూర్యప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం కడనూతల గ్రామంలోని ఆర్‌ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల స్పెషల్ క్యాంప్‌లో భాగంగా బుధవారం బిట్రగుంట ఎస్‌సి, ఎస్‌టి కాలనీలోని ఎంపిపి స్కూల్ విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్, పరుగు పందాలు వంటి ఆటల పోటీలను నిర్వహించామన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారని తెలిపారు. పాఠశాల అధ్యాపకులు, ఎన్‌ఎస్‌ఎస్ సమాన్వయ కర్తలు ఎ.కిరణ్ కుమార్, వై.కిరణ్ కుమార్, వాలంటీర్లు పాల్గొన్నారు.

హైలెవెల్ కెనాల్ పనులు పూర్తి చేయాలి

ఎంఎల్ఎకు వినతిపత్రం అందజేసిన ఎపి రైతుసంఘం

ప్రజాశక్తి-మర్రిపాడు

సోమశిల హై లెవెల్ కెనాల్ పనులు పూర్తి చేయాలని గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో తిరుగుతున్న ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డికి బుధవారం ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య వినతి పత్రం అందజేశారు. హైలెవెల్ కెనాల్ పనులు చేపట్టి దాదాపు 12ఏళ్లు పూర్తయిందని కానీ ఇప్పటికీ రూపురేఖలు లేవన్నారు. గత ప్రభుత్వం హయాంలో కొన్ని పనులు చేయగా ప్రభుత్వం మారడంతో హైలెవెల్ కెనాల్ పనులు మందకొడిగా సాగుతున్నాయన్నారు. పైపులైన్లు, పంపు షెడ్లు నిర్మించారని రోజులు గడిచే కొద్ది అవి తుప్పు పట్టే ప్రమాదం ఉందన్నారు. ప్రాజెక్ట్‌లో భాగమైన మొదటి రిజర్వాయర్ పడమటి నాయుడు పల్లి దగ్గర కేతామన్నేరుపై నిర్మించాల్సి ఉండగా భూ సేకరణ, రిజర్వాయర్ పనులుఇప్పటికీ చేపట్టలేదన్నారు. వెంటనే పనులు చేపట్టాలని కోరారు. రిజర్వాయర్ పనులు నత్త నడకన సాగుతుండడంతో భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాల నుండి వచ్చిన వరద నీరు రిజర్వాయర్‌లో చేరడంతోవచ్చిన నీరు వృథాగా సముద్రం

ఎంఎల్ఎతో మాట్లాడుతున్న నాయకులు

పాలవుతుందన్నారు. హై లెవెల్ కెనాల్ పూర్తయి ఉంటే మెట్ట ప్రాంత ప్రజలకు సాగు, తాగునీరు అంది ఉండేదని, వలసలు నివారించబడేవన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించి యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి రహం తుల్లా, సిఐటియు మండల కార్యదర్శి రత్నయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గంగినేని తిరుపతి, తదితరులున్నారు.

సామాన్యులపై మోయలేని భారం

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని పోతిరెడ్డిపాలెంలోని శ్రీవాణి కాలనీ, వారాధి సెంటర్, పల్లిపాలెం, తిప్ప, అంబేద్కర్ సెంటర్, చంద్రశేఖర్‌పురంలో ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గండవరపు శేషయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్యులపై అధికభారాలు మోపడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దేశమంతటా ఒకే పన్ను విధానం అని చెప్పిన మోడీ కేంద్రంప్రభుత్వం జిఎస్‌టి పరిధిలోకి డీజిల్, పెట్రోల్ ఎందుకు చేర్చలేదని రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిత్యావసర సరుకులు ధరలుపెరిగి ఆకాశాన్నంటుతున్నాయన్నారు. రూ.450 ఉన్న గ్యాస్ బండ రూ.1180కి పెంచిన ఘనత బిజెపికి దక్కుతుందన్నారు. మోటార్లకు మీటర్లు బిగించి దేశంలోనే మనరాష్ట్ర రైతుల మెడకు ఉడితాడు కడుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రుణాంధ్రప్రదేశ్ గా మారిందన్నారు. రాబోవు రోజుల్లో భావితరాలు బతకాలంటే భారాలు వేసి మోసే ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. వామపక్షాలు ప్రజలకు అండగా ఉండి ప్రజాపోరు నడపాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌కె బాబు, రమణయ్య, రమేష్, అన్వర్, ఖాదర్‌బాషా, పెద్దబ్బయ్య, భాస్కర్, శివ, విజయ్ కుమార్, సురేష్, వెంకటేష్, మణి, మోహన్, రత్నమ్మ, హసీనా, ఫాతిమా పెంచలమ్మ, గౌసియా, తదితరులు పాల్గొన్నారు.

'హెచ్3ఎన్2' వైరస్‌పై అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

హెచ్3ఎన్2 వైరస్ కాస్త ఇబ్బంది కలిగిస్తుందని, కాబట్టి ప్రజలంతా ఈ వైరస్‌పై అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు జిల్లా వైద్యశాల సూపరిండెంట్ శేషారత్నం, ఊపిరితిత్తుల నిపుణులు డాక్టర్ బాలాజీ అన్నారు. బుధవారం పల్మనాలజీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఆత్మకూరు పురపాలక పరిధిలోని ప్రభుత్వ జిల్లా హాస్పిటల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఊపిరితిత్తులు వ్యాధి నిపుణులు డాక్టర్ బాలాజీ మాట్లాడుతూ హెచ్3ఎన్2 వైరస్ తీవ్రత నివారించడమనే విషయాలు కూలంకషంగా వివరించారు. కోవిడ్-19పై అప్రమత్తంగా ఉండాలని వ్యాధి బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నారాయణ మెడికల్ కళాశాల పర్మనాలజీ పిజి విద్యార్థులు డాక్టర్ ప్రవళిక మాట్లాడుతూ హెచ్3ఎన్2 వైరస్ చాలా తీవ్రమైనదని, అది నిమోనియానిగా మారి కొంతమందిలో మరణం సంభవించవచ్చని తెలియజేశారు. అందుకే వ్యాధి బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని

మాట్లాడుతున్న డాక్టర్ శేషారత్నం

వాల్ పోస్టర్స్‌తో సహా వివరించారు. డాక్టర్ నిధియా మాట్లాడుతూ ప్రస్తుతం కోవిడ్ 19 దానిలో వేరియంట్స్ గురించి ప్రస్తుతం ఉన్న కోవిడ్ కేసులు ఎన్ని అని లెక్కలతో సహా వివరించారు. చివరగా వ్యాధిబారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు సరైన హ్యాండ్ వాష్ పద్ధతులు మాస్కు ధరించడం భౌతిక దూరం పాటించడం వంటివి అందరికీ అర్థం అయ్యేలా వివరించారు. కార్యక్రమంలో ఆర్ఎంఒ డాక్టర్ మునికృష్ణ, ఎపిఎస్ ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి, ల్యాబ్ సూపర్‌వైజర్ సుధాకర్, హాస్పిటల్స్ స్టాఫ్, ఆశ వర్కర్లు, తదితరులున్నారు.

గుంతలమయంగా రోడ్డు

ప్రజాశక్తి-వరికుంటపాడు

వరికుంట పాడు మండలం విరువూరు నుండి పామూరు మధ్య రహదారి మోకాటి లోతు గుంతలతో రోడ్డు దర్శనమిస్తున్నాయి. ఆటోలు ద్విచక్ర వాహనదారులు ప్రయాణం చేయాలంటే హడలిపోతున్నారు. ఇటీవల కాలంలో వేగంగా వెళుతున్న కారు గోతులు వద్ద అదుపు చేయలేక ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ఇటు ఆర్ అండ్ బి అధికారులు.. అటు పాలకులు.. ఎన్నికల సమయంలో మాత్రమే హామీలు కురిపిస్తారు కానీ, ఈ రోడ్డు వైపు పట్టించుకునే నాథుడే కరువయ్యారని స్థానికులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. రాత్రి సమయంలో ద్విచక్ర వాహనదారులు దగ్గరకు వెళ్లే దాకా రోడ్డు కనబడక గాయాలపాలయ్యారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పామూరు నుండి పెద్దిరెడ్డిపల్లి వరకు ఉన్న రోడ్డును మరమ్మతులు చేయించాలని వాహనదారులు కోరుతున్నారు.

అగ్ని ప్రమాదాల నివారణకు మాక్‌డ్రిల్

ప్రజాశక్తి-మర్రిపాడు

స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అగ్నిప్రమాదాల నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఫైర్ సిబ్బంది మాక్‌డ్రిల్ నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలు వంటశాలలో గ్యాస్ వాడుతునప్పుడు తగు జాగ్రత్తలను తీసుకోవాలని వివరించారు. గ్యాస్‌లో మంటలు చెలరేగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై ప్రాక్టికల్‌గా మంటలను ఎలా అదుపు చేయాలో మహిళలచే చేయించారు. అగ్ని ప్రమాదాలలో చిక్కుకున్న వారిని, గాయపడిన వారిని ఎలా రక్షించాలో వివరించారు. కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి బి.పెంచలయ్య, ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి, సరోజ, సహోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఉపాధి' పనులు పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని అల్లంపాడులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను బుధవారం ఇన్‌ఛార్జి ఎంపిడిఒ మస్తాన్‌ఖాన్ పరిశీలించారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉపాధి కూలీలు ఉదయాన్నే పనులు మొదలు పెట్టి 10గంటలకు పూర్తి చేసుకొని ఇల్లు చేరుకోవాలని సూచించారు. కూలీలకు ఒఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. రోజుకు రూ.272 పొందేవిధంగా కొలతలు ప్రకారం పనులు చేసుకోవాలన్నారు. వేసవి తాపాన్ని తట్టు కొనేందుకు వీలుగా మంచినీటిని తీసుకోవాలని, వడదెబ్బకు గరైతే వెంటనే ఒఆర్ఎస్ ప్యాకెట్ ఒక లీటర్ నీటిలో వేసుకుని తాగాలని సూచించారు.

ఓఆర్ఎస్ ప్యాకెట్లు చూపుతున్న కూలీలు

అలసటకు గురైన వారు కొంచెం సేపు పనిదగ్గర ఏర్పాటు చేసిన టెంట్ కింద సేద తీరాలని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలను పాటించి పనులు చేయాలని, ముందుగా కొలతలు తీసుకొని పనులు చేసుకోవాలని ఎపిఒ పి.సునీల్ కుమార్ కూలీలకు సూచించారు. కూలీలకు పనికల్పించే విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్న క్షేత్ర సహాయకుడు ఎన్.తిరుపతిని అభినందించారు.

ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-బిట్రగుంట

రంజాన్ పర్వదినం సందర్భంగా విశ్వనాథరావుపేట పంచాయతీ ఇబ్రహీంపేట జామియా మసీదు ముస్లిం సోదరులకు వైసిపి బోగోలు మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, బుధవారం సహరి విందును ఏర్పాటు చేసినట్లు ఇబ్రహీంపేట వైసిపి నాయకుడు షేక్ షమీవుల్లా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులు ఉపవాసాలతో భక్తిశ్రద్ధలతో దేవుని ప్రార్థిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిరాజ్, ముక్తహర్, రఫీ, ఆలీబాషా, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

యాప్‌పై శిక్షణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : స్థానిక వెలుగు కార్యాలయంలో ఎన్ఆర్ఎల్ఎం.లోకాస్ యాప్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం వెలుగు ఏరియా కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగు ఏరియా కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్ఎల్ఆర్ఎం.లోకాస్ యాప్ శిక్షణలో ఎపిఎంలకు మండలానికి ఇద్దరు సిసిలు ఇద్దరు విఒఎలకు శిక్షణ ఇచ్చి వీరిని టిఒటిలుగా తయారు చేస్తామని తెలిపారు. వీరు మండలాలలో ఉన్న సిసిలకు శిక్షణ ఇవ్వడం ఇస్తారని తెలిపారు. ఈ యాప్ పొదుపు లావాదేవీలు వ్యక్తిగత లావాదేవీలు ఉంటాయని యాప్ ద్వారా దేశంలోని ఎక్కడైనా యాప్ ఓపెన్ చేసి వారికి సంబంధించిన లావాదేవీలు చూసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కే.కాంతారావు, ఎపిఎం టిఒటి ట్రైనర్, మోహన్ రావు సిసి, హరి సిసి, ఎపిఎం వెంకమ్మ పాల్గొన్నారు.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A.No. 397/2021
O.S.No. 69/2018
ముప్పవరపు వెంకట రావు ...పిటీషనర్ / వాది
వర్సెస్
మానికల తిరుపతమ్మ మరియు ఇతరులు
... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు
నోటీసు
టు,
R5. పోట్లూరి అలివేయ, భర్త శ్రీను, 5వ లైను, జనార్ధన కాలనీ, కందుకూరు, నెల్లూరు జిల్లా.
పై నెంబరు పిటీషన్‌లో మానికల సుబ్బారావు కి మిమ్ములను వారసురాలిగా చేర్చి, మీ నోటీసు నిమిత్తం మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం తే24-04-2023 దిన వాయిదా వేసియున్నారు. ఆరోజు ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
ఉప్పుటూరి రాజేంద్ర ప్రసాద్
లింగాబత్తిన బ్రహ్మయ్య
జరుగుమల్లి వసంత లక్ష్మి
పిటీషనర్‌తరపు న్యాయవాదులు

IN THE COURT OF THE IVth ADDL. DISTRICT JUDGE, NELLORE.
G.O.P.No. 101 / 2023
(IN THE MATTER OF THE MINOR BY NAME TALISETTY VIVEK NOW AGED ABOUT 13 YEARS, SON OF TALISETTY JAYA PRAKASH)
TALISETTY JAYA PRAKASH,
Rep. by his G.P.A. Holder Sri
Jamalla Ramachandra Sarath Babu. ... Petitioner
Vs
Nill ... Respondent
జనరల్ నోటీసు
పై పిటిషన్‌లో మైనర్ అయిన TALISETTY VIVEK కు సంబంధించిన క్రింది పిటిషన్ షెడ్యూలు దాఖలా ఆస్థిని అమ్ముటకు తన తండ్రి అయిన TALISETTY JAYA PRAKASH సంపూర్ణ హక్కు కోసం పై నెంబరు పిటిషన్ తన G.P.A. Holder అయిన Jamalla Ramachandra Sarath Babu గారి ద్వారా దాఖలు చేయించి మైనర్ తండ్రి అయిన TALISETTY JAYA PRAKASH ను గార్డియన్‌గా నియమించి పిటిషన్ షెడ్యూలు దాఖలా ఆస్థిని TALISETTY JAYA PRAKASH అమ్మగా వచ్చిన ప్రతిఫలమును మైనర్ అయిన TALISETTY VIVEK కు చదువులకు మిగతా అవసరాలకి వాడాలని కోరుచూ పై వారి కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నందున సదరు పిటిషన్ విషయమై ఎవ్వరికైనను అభ్యంతరములు ఉన్నయెడల తే3-5-2023 దిన ఉదయం 10.30 గంటలకు పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.
PROPERTY SCHEDULE
Sri Potti Sreeramulu Nellore Registration District, Stonehousepet Sub Registration, Nellore Municipal Corporation, Lakshmipuram area, Plot No.135, out of 69.5 Ankanams, Eastern Part 50 ankanams 9 sft site wherein Ground Floor construction of 24.80 ankanams R.C.C. roof and First Floor Construction under Municipal Ward No.3 bearing Present Door No.3-4-45, Old Assessment No.533 and New Assessment No.1031002874 Bounded by: East: House of Munaga Subba Rayudu, South:Raod,West:Own Compound wall of Pasumarti Ramesh Babu and Venkata Subrahmanyam, North : Shed of Dodla Subba Reddy.
// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వి.శంకర నారాయణ
టి.సాయి స్వరూప్
అడ్వకేట్స్, నెల్లూరు, సెల్: 70134 27963